క్లుప్తంగా

నూర్‌షావలీ దర్గా కమిటీ అధ్యక్షుడిగా యూసఫ్


మంత్రి పెద్దిరెడ్డి చేతులు మీదుగా నియామకపత్రం అందుకుంటున్న యూసఫ్

పుంగనూరు: పట్టణంలోని సయ్యద్ నూర్ షావలీ బాబా దర్గా కమిటీ అధ్యక్షుడిగా యూసఫ్ నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు జారీ చేసిన ఉత్తర్వును మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులమీదుగా అందుకున్నారు. యూసఫ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి పెద్దిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మదనపల్లెలో జాబ్‌మేళా

పుంగనూరు: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మదనపల్లె బీటీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పది నుంచి ఆపై తరగతులు చదివిన వారందరూ మేళాకు హాజరుకావచ్చన్నారు. ఉదయం 10 గంటలకు జాబ్ మేళా ప్రారంభమవుతుందని, పలు కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి, అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని వివరించారు.

లోక్‌అదాలత్‌పై అవగాహన


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సోమల: పుంగనూరు కోర్టులో శనివారం నిర్వహించనున్న లోక్ అదాలత్‌పై పోలీసులు గురువారం అవగాహన కల్పించారు. స్థానిక బస్టాండ్ కూడలి నుంచి ర్యాలీ నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ బాలచంద్ర మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో రాజీకి ఆస్కారమున్న కేసులను వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు.

వాటర్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ


భూమి పూజ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

రామకుప్పం: పంచాయతీ పరిధిలోని మిట్టపల్లె గురువారం ఓవర్‌హెడ్‌ట్యాంకు నిర్మాణానికి సర్పంచ్ మురళీకృష్ణ భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ జల జీవన్ మిషన్ కింద రూ.21.26 లక్షల వ్యయంతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల తాగునీటి ట్యాంకు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సుబ్రమణ్యం, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కో–కన్వీనర్ చంద్రారెడ్డి, స్థానిక నేతలు విజయ్‌కుమార్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, వార్డు సభ్యుడు జమీను ప్రసాద్, పార్టీ టౌన్ అధ్యక్షుడు అప్పి, సచివాలయ కన్వీనర్ రామిరెడ్డి పాల్గొన్నారు.

గజ బాధితులకు నష్ట పరిహారం


చెక్కులు పంపిణీ చేస్తున్న అధికారులు

బంగారుపాళెం: మండలంలోని కొదలమడుగు, కీరమంద, మొగిలివారిపల్లె పంచాయతీలలో ఏనుగుల దాడుల్లో పంటలు నష్టపోయిన రైతులకు గురువారం సాయంత్రం అటవీశాఖ అధికారులు పరిహారం చెక్కులు అందజేశారు. పలమనేరు రేంజ్ అధికారి నయీమ్‌అలీ మాట్లాడుతూ, అటవీ సరిహద్దు గ్రామాల్లో ఏనుగుల దాడుల మూలాన పంట నష్టపోయిన రైతులకు అటవీశాఖ నష్టపరిహారం ఇస్తోందన్నారు. కొదలమడుగు సర్పంచ్ మాలతీ మాట్లాడుతూ, కొదలమడుగు, బండ్లదొడ్డి, సామచేను మిట్ట, కీరమంద, వేపనపల్లె, టేకుమంద, మొగిలి, మొగిలివారిపల్లె గ్రామాల్లో ఏనుగులు ప్రతి ఏటా పంటలపై దాడులు చేస్తున్నాయని, దాంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటపైకి ఏనుగులు రాకుండా కట్టడి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ రమేష్, ఎంపీటీసీ రవీంద్ర, అటవీశాఖ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్కానింగ్ కోసం ప్రదక్షిణలు

చిత్తూరు రూరల్: జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ గర్భిణి స్కానింగ్‌కు వస్తే మూడు రోజుల నుంచి ప్రదక్షిణలు చేయించుకుంటున్నారని నిరసిస్తూ బాధితురాలి కుటుంబ సభ్యులు గురువారం ఆ విభాగం వద్ద గొడవకు దిగారు. అక్కడి సిబ్బంది దురుసుగా ప్రవర్తించడంతో గర్భిణి కుటుంబీకులు సూపరింటెండెంట్ అరుణ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశా రు. ఆయన స్పందించారు. స్కానింగ్ చేయాలని స్కానింగ్ విభాగ సిబ్బందిని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో మాట్లాడి శాంతింపజేశారు.

వివక్ష లేని సంక్షేమం

- పేదరికమే ప్రామాణికంగా పథకాలు
- అర్హులందరికీ లబ్ధి
- ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం
- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు


ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే


లబ్ధిదారుకు సంక్షేమ బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వి.కోట: కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా.. పేదరికమే ప్రామాణికంగా.. వివక్షకు తావు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే వెంకటేగౌడ, కొనియాడారు. గురువారం మండలంలోని పత్రపల్లె, ముదిమడుగు, కేజీయఫ్‌రోడ్డు, షికారీ కాలనీ ఏరియాలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులుతో కలిసి ఆయన పాల్గొన్నారు. దాదాపు 717 ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్ పంపిణీ చేశారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి.. సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రజల ఇంటి ముంగిటకే పథకాలను చేరుస్తున్నారని తెలిపారు. జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకం పొందాలంటే జన్మభూమి కమిటీలు దయాదాక్షిణ్యాలు కావాల్సివచ్చేదన్నారు. కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదని చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులను వెతుక్కుంటూ పథకాలే వస్తున్నాయని వెల్లడించారు. చంద్రబాబు కేవలం ఎన్నికల సమయంలో హామీలు గుప్పించి, తర్వాత ముఖం చాటేస్తారని ఆరోపించారు. ప్రజలను మోసం చేసిన విషయం మర్చిపోయి, ఇప్పుడు లోకేష్‌ను బలవంతంగా జనం మీద రుద్దినా ఎవరూ నమ్మరని స్పష్టం చేశారు. ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకం అందకపోతే, వెంటనే వలంటీర్ల ద్వారా దరఖాస్తు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ యువరాజు, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, తమీమ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్, సర్పంచ్ పీఎస్ లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు పత్రపల్లి చలపతి, లావణ్య హరికుమార్, చలపతి, కళాశాల కమిటీ చైర్మన్ అమరనాథ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

విజయమే మన లక్ష్యం


ప్రచార సామగ్రి అందిస్తున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి

సదుం: వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయమే మన లక్ష్యమని, ఆ దిశగా సమష్టిగా కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని తిమ్మినాయునిపల్లె, అమ్మగారిపల్లె, ఎర్రాతివారిపల్లె, బూరగమంద, చెరుకువారిపల్లె, నడిగడ్డ, సదుం 1,2 సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథుల శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గడప గడపకు వెళ్లి జనంలో చైతన్యం తీసుకురావాలని కోరారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. అనంతరం నువ్వే మా నమ్మకం జగన్ సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్లప్ప, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి పీఏ మురళీకృష్ణారెడ్డి, జెసీఎస్ మండల కన్వీనర్ ప్రకాష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

కుప్పం: వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను శుక్రవారం పట్టణంలోని ఎస్ఈబీ స్టేషన్ వద్ద వేలం వేయనున్నట్లు సెబ్ సీఐ కిషోర్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆసక్తిగలవారు రూ.5 వేల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని సూచించారు.

వైభవంగా సల్లాపురెమ్మ జాతర


అమ్మవారి సేవలో వైఎస్సార్‌సీపీ నేతలు

బైరెడ్డిపల్లె: మండలంలోని కొత్తయిండ్లు గ్రామంలో బుధవారం రాత్రి వైభవంగా సల్లాపురెమ్మ జాతర నిర్వహించారు. పొలిమేరలోని అమ్మవారి శిరస్సుకు ప్రత్యేక పూజలు చేశారు. పురవీధుల్లో ఊరేగించి గురువారం ఉదయం ఆలయం వద్ద ప్రతిష్ఠించారు. అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. రాజంపేట నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు బైరెడ్డిపల్లె కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ జీడీ బాబు, సర్పంచులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి, బాలకృష్ణగౌడ్, వెంకటేష్ ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, వినాయకం, సురేష్, లక్ష్మమ్మ తదితరులు అమ్మవారిని సేవించుకున్నారు.

ముర్రు పాలతో రోగనిరోధక శక్తి


గర్భిణులకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి

రొంపిచెర్ల: పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు తాగిస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుందని వైద్యాధికారి దినేష్ కుమార్ నాయక్ తెలిపారు. గురువారం స్థానిక పీహెచ్‌సీలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో భాగంగా గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సురక్షితమైన ప్రసవం కోసం ప్రభుత్వాస్పత్రుల్లో చేరాలని సూచించారు. అలాగే ఆర్థిక సాయం అందుతుందని చెప్పారు. బిడ్డకు అవసరమైన వ్యాక్సిన్లు సైతం ఉచితంగా వేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ కాంతమ్మ, ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, పీహెచ్ఎన్ పార్వతమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ పంకజాక్షి పాల్గొన్నారు.

13న చేపల చెరువుల వేలం

సోమల: మండలంలోని కందూరు పంచాయతీలో ఉన్న చెరువులు, కుంటల్లో చేపలను ఈ నెల 13వ తేదీన వేలం వేయనున్నట్లు కార్యదర్శి జైశంకర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆసక్తి గలవారు నిర్దేశిత డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని సూచించారు.

పట్టభద్రుల సంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి


మాట్లాడుతున్న పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి

పలమనేరు: పట్టభద్రుల సంక్షేమమే లక్ష్యంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. పట్టభద్రుల వాణిని శాసన మండలిలో వినిపించే అవకాశం కల్పించాలని కోరారు. తొలి ప్రాధాన్యతా ఓటుతో అండగా నిలవాలని విన్నవించారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, డీఎస్సీ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించేందుకు పాటు పడతామని వెల్లడించారు. ప్రైవేటు కళాశాలల్లో పనిచేసే లెక్చరర్లకు ప్రభుత్వ గుర్తింపు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు వీరబ్రహ్మంగారి ఆలయ కుంభాభిషేకం


విద్యుద్దీపాలంకరణలో ఆలయం

యాదమరి: మండలంలోని పెరుమాళ్లపల్లెలో శ్రీవీరబ్రహ్మంగారి ఆలయ కుంభాభిషేకం శుక్రవారం నిర్వహించనున్నట్లు నిర్మాణ దాతలు రాజారెడ్డి, మల్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆలయ ఆవరణలో హోమ పూజలు నిర్వహించారు. సాయంత్రం విగ్రహాలను మేళతాళాలతో ఊరేగించారు. శుక్రవారం మధ్యాహ్నం అన్నదానం చేస్తున్నట్లు నిర్మాణ దాతలు తెలిపారు.

చిరుధాన్యాల సాగుపై అవగాహన


పుంగనూరు: మాట్లాడుతున్న ఏడీ నాగపద్మిని

పలమనేరు: గంగవరం మండలం కీలపట్లలో చిరుధాన్యాల సాగుపై మహిళా రైతులకు జిల్లా వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు నాగపద్మిని గురువారం అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్య రక్షణపై శ్రద్ధ పెరిగినందును భవిష్యత్తు చిరుధాన్యాలదే అన్నారు. సేంద్రియ విధానంలో చిరుధాన్యాలను పండిస్తే మంచి డిమాండ్ వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ హేమలత పాల్గొన్నారు.

పుంగనూరు: పట్టణంలోని మేలుపట్లలో చిరుధాన్యల సాగుపై మహిళా రైతులకు శిక్షణ ఇచ్చారు. నాగపద్మిని మాట్లాడుతూ చిరుధాన్యాల సాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఏఓ రాజేష్, ఏఈఓ జయంతి పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండలంలోని రాజుపల్లెలో మహిళా రైతులకు చిరుధాన్యాల సాగు, సేంద్రియ వ్యవసాయంపై జిల్లా వనరుల కేంద్రం అధికారి లక్ష్మీప్రసన్న అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏఓ రబీబా, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, నాయకులు కృష్ణప్ప, సురేంద్రరెడ్డి, వీఏఏ బాలాజీ పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

తవణంపల్లె: సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి ఆదేశించారు. గురువారం గోవిందరెడ్డిపల్లె, పుణ్యసముద్రం, ఎగువ తవణంపల్లె సచివాలయాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు సత్వర సేవలు అందించాలన్నారు.

విద్యారంగం అభివృద్ధికి ప్రాధాన్యం


రేషన్‌షాపులో తనిఖీ చేస్తున్న విజయ్ ప్రతాప్ రెడ్డి

కుప్పం: విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి ఆదేశించారు. గురువారం రామకుప్పం బాలుర ఉన్నత పాఠశాలు, గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయరీని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ నాడు–నేడు పథకం కింద సర్కారు బడుల రూపురేఖలు మారాయన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకు నాణ్యమై భోజనం వడ్డిస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ప్రోత్సాహాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరాలని కోరారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మీ, బీసీ సంక్షేమ అధికారి రబ్బానీ బాషా పాల్గొన్నారు.

పెద్దపంజాణి: రేషన్ కార్డుదారులకు సక్రమంగా ఉచిత బియ్యం పంపిణీ చేయాలని విజయ్ ప్రతాప్ రెడ్డి ఆదేశించారు. గురువారం మండలంలోని అమ్మరాజుపల్లె రేషన్ షాపు, అంగన్ వాడీ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రేషన్ దుకాణంలో పంపిణీ చేయాల్సిన బియ్యం కంటే తక్కువగా ఉండటంతో డీలర్‌పై చర్య తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మత్తు పదార్థాలతో జీవితాలు ఛిద్రం

బంగారుపాళెం: యువత మత్తు పదార్థాలకు అలవాటుపడితే జీవితాలు నాశనం అవుతాయని సీఐ నరసింహారెడ్డి తెలిపారు. మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై గురువారం పోస్టర్ల ద్వారా ప్రజా చైతన్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ గంజాయి, బ్రౌన్‌షుగర్, హెరా యిన్, మద్యానికి యువత దూరంగా ఉండాలని తెలిపారు. వీటికి బానిస అయితే కలిగే అనర్థాలను వివరించారు. డ్రగ్స్ కలిగి ఉన్నా, సరఫరా చేసినా కేసులు నమోదు చేస్తారని హెచ్చరించారు. ఎస్ఐ మల్లికార్జున్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న పోలీసులు



శుభాశీస్సులు

కుప్పంలోని ఓ ప్రైవేట్ కల్యాణమండపంలో గురువారం రెస్కో మాజీ చైర్మన్ చక్రపాణిరెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. వధూవరులు పావని, యదుభూషన్ రెడ్డిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, రెస్కో చైర్మన్ సెంథిల్‌కుమార్ పాల్గొన్నారు.

–కుప్పం

గర్భిణులకు 'సంపూర్ణ పోషణ'



పోషణ కిట్ పంపిణీ చేస్తున్న అమ్ము, పౌష్టికాహారం అందిస్తున్న వైద్యాధికారి విజయ్‌చంద్ర

పుంగనూరు: తల్లీబిడ్డల ఆరోగ్యరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌లు అందిస్తున్నట్లు వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ అమ్ము తెలిపారు. గురువారం పట్టణంలోని యూబీ కాంపౌండ్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, చిన్నారులకు పోషణ కిట్‌లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చి చిన్నారుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేస్తోందన్నారు. సంక్షే పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆయేషా, ఐసీడీఎస్ సిబ్బంది సల్మా, రాణీప్రమీల పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లె: స్థానిక పీహెచ్‌సీలో మహతి ఫౌండేషన్ సహకారంతో గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. వైద్యాధికారి విజయ్‌చంద్ర మాట్లాడుతూ రక్తహీనత రాకుండా గర్భిణులు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని సూచించారు. చిన్న వయసులో పెళ్లి చేసుకుంటే మాతృ, శిశు మరణాలు సంభవించే ప్రమాదముందని హెచ్చరించారు. సకల వసతులు ఉన్నందున ప్రభుత్వాస్పత్రుల్లోనే కాన్పు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ పాల్గొన్నారు.



మద్యం.. ధ్వంసం



పలమనేరు ఎస్ఈబీ పోలీసులు వివిధ ప్రాంతాల్లో సీజ్ చేసిన రూ.5లక్షల విలువైన కర్ణాటక మద్యాన్ని గురువారం ధ్వంసం చేశారు. అలాగే పలు కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను రూ.9,04,470లకు వేలం వేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎల్లయ్య తెలిపారు.

– పలమనేరు

పంట నమోదు తప్పనిసరి


పంటలు పరిశీలిస్తున్న హబీబ్‌బాషా


మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ బాషా

పులిచెర్ల(కల్లూరు): రైతులు సాగుచేసిన పంట వివరాలను ఈ–క్రాప్‌లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయశాఖాధికారి హబీబ్‌బాషా స్పష్టం చేశారు. గురువారం ఆయన వ్యవసాయశాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మండలంలోని గారిశెట్టివారిపల్లె, మతుకువారిపల్లె, ఆవుల పెద్దిరెడ్డిగారి పల్లెల్లో రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఆర్‌బీకేల్లో ఎరువుల నిల్వలను అవసరాలకు తగ్గట్లు ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకుడు మధుసూదన్‌రెడ్డి, ఏఓ హరి ప్రసాద్ పాల్గొన్నారు.

రైతుభరోసా కేంద్రాలతో వ్యవ'సాయం'

సదుం: వ్యవసాయానికి అండగా నిలిచేందుకే ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాలు ప్రారంభించినట్లు జిల్లా వ్యవసాయశాఖాధికారి హబీబ్‌బాషా తెలిపారు. గురువారం స్థానిక ఆర్‌బీకేలో ఆయన వీవీఏలతో సమావేశం నిర్వహించారు. ఆధునిక పరికరాలు, సాగులో వినూత్న విధానాలపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నగదు సక్రమంగా అన్నదాతల ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంట నమోదు, పీఎం కిసాన్ ఈకేవైసీ, ఎరువుల సరఫరా తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలో సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ మాధవి పాల్గొన్నారు.